నవంబర్ 1న కేదార గౌరీ వ్రతం

-భక్తులకు సకల సదుపాయం : ఇఓ

శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త : దీపావళి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాల యంలో నిర్వహించే 'కేదార గౌరీ వ్రతం' నిర్వహణకు ఆలయం విస్తృత ఏర్పాట్లు చేస్తుంది.ఈ నేపథ్యంలో ఆలయ ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ సిబ్బందికి దిశ దెశ నిర్దేశం చేసారు. నవంబర్ 1 నుంచి కార్తీక మాసం ప్రారంభం అవుతుంది కాబట్టి వచ్చిన ప్రతి భక్తుడు ప్రశాంతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకునే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

కార్తీక మాసం ప్రతి భక్తునికి సుదర్శనం కల్పించాలి:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం మహిళల మనోభావాలకు అనుగుణంగా దర్శనాలు, దీపాలు వెలిగించుకొనుటకు అవకాశం,అలాగే ఉదయం ఆలయం తీసిన ప్పటి నుంచి రాత్రి ఆలయం మూసే వరకు వచ్చిన ప్రతి భక్తునికి ప్రసాదాలను అందిం చాలని సమీక్షా సమావేశంలో ఆలయ ఇఓ తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సూచించారు. ఆలయ అర్చకులు,సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపాల కాంతితో ముస్తాబు చేయాలని ఈ శక్తితో మనం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు బలం చేకూరుతుందన్నారు.కార్తీక మాసం గతం కన్నా భిన్నంగా ఆలయాలను విద్యుత్ దీకరణకు అవకాశం కల్పించాలన్నారు. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి కార్తీక మాసం వచ్చే ప్రతి భక్తునికి ఉదయం నుంచి సాయంత్రం వరకు తప్పని సరిగా ప్రసాదాలు అందించాల న్నారు. ఒక్కొక్క సోమవారం ఒక్కొక్క కోనేరులో దీపాలు వెలిగించాలని ఇందులో భక్తుల భాగస్వామ్యం అవసరం అన్నారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే లక్ష కుంకుమార్చన, దీపారాధనకు సంబంధించి ఇఓ అర్చకులను ప్రశ్నించగా ఉత్సవర్లకు మాత్రమే చేస్తున్నట్లు చెప్పగా అలాకాదని మూలవిరాట్టుకు నిర్వహించాలన్నారు. ఈ అంశానికి సంబంధించి వైదిక కమిటి చర్చించి ఈ ఏడాది కార్తీక మాసంలో నిర్వహించే లక్ష దీపారాధన, కుంకుమార్చనలో మూల విరాట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇఓ అభిప్రాయపడ్డారు. అలాగే ఆలయంలో నిత్యం వేద పారాయణం ఎంతో అవసరం అన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

పార్టీలో కొత్తవారికి అవకాశం కల్పిస్తాం : ఎమ్మెల్యే

వాకాడు, అక్టోబర్ 24 ప్రభాతవార్త : వేరే పార్టీలోని కరుడు కట్టిన వారికి కాకుండా టిడిపిని గౌరవించే కొత్త వారికి పార్టీలోకి అవకాశం కల్పిస్తా మని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గురువారం వాకాడు మండల పరిధిలోని వాకాడు, ముట్టెంబాక, దుగ్గరాజపట్నం గ్రామాలలో సిసి రోడ్లకు పూజా కార్యక్రమాలు చేపట్టి శిలాఫలంకు శంకుస్థాపన చేశారు. వాకాడులోని టెంకాయతోపు నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దాయన మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డిపై నాకు గౌరవం ఉండడంతో ఆయన పేరున కాలనీ ఇల్లులు మంజూరు చేశానన్నారు. ఈ ప్రాంతంలో జల జీవన్ మిషన్‌లో భారీగా అవకతవకలు జరిగాయని విచారణ జరిపిస్తానని ప్రకటించారు. వివోఎలతో పాటు సిసిలను కూడా పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించి, తీరు మార్చుకోకపోతే మిమ్మల్ని ఎవరు కాపాడలేరు ప్రభుత్వం మారిందన్న విషయం గ్రహించాలని ఎమ్మెల్యే ఘాటుగా హెచ్చరించారు. అధిష్టానం మేరకు పార్టీలోకి కొత్తగా వచ్చేవారు పాతవారితో కలిసి ఉండాలని, పెత్తనం కోసం రాకూడదని ఆయా పంచాయతీలలో పాతవారితో కొత్తవారు కలిసి పని చేయాల్సిందేనని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీలోకి సన్నారెడ్డి విజయ శేఖర్‌రెడ్డి రాకతో, అదే విధంగా మండలంలోని మరి కొంత మంది నాయకులు రావడంతో మెజార్టీని తగ్గించారన్ని నాయకులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో టిడిపి కన్వీనర్ మధురెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, పాపారెడ్డి, పురుషోత్తం రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, కృష్ణమూర్తి, నెల్లూరు సుధాకర్‌రెడ్డి, జైపాల్, అన్నమేటి చంద్రయ్య, తహశీల్దార్ రామయ్య, ఎంపిడివో అన్నపూర్ణరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సివిల్ పోలీసులు జోరు పెరిగిందా...

అటవీశాఖ జోరు తగ్గిందా!

-వెలుగోండ అడువులల్లో ఊపందుకుంటున్న ఎర్రచందనం స్మగ్లింగ్
-ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టడంలో సివిల్ పోలీస్ ముందంజ
-స్మగ్లింగ్ నివారణలో అటవిశాఖ అంతంత మాత్రమేనా!

ఎర్రచందనం వృక్షాలు (ఫైల్ ఫోటో)

వెంకటగిరిరూరల్ అక్టోబర్ 24 ప్రభాతవార్త:అటవి సంపదను కావడవల్సి అటవి శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎప్పుడు విది నిర్వహణలో బిజి బిజిగా ఉండే సివిల్ పోలీస్ అటివి సంపదను కాపాడటంతో ముందంజలో ఉన్నారనేది ప్రస్తుత సమాచారం.గత కొద్ది నెలలగా జిల్లా లోని సివిల్ పోలీసులు వెంకటగిరి వెలుగోండ ప్రాంతంలో మరియు ఆత్మకూరు, ఉదయగిరి ప్రాంతంలో కోట్లు రూపాయులు ఎర్రచందనం దుంగలను సివిల్ పోలీసులు స్వాధీనం చేసుకోవడం బడా స్మగ్లర్లును సైతం కట కటాలు వెనుకకు పంపడం జరిగింది. అటవి శాఖ అధికారలు మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే విమర్శలు జిల్లాలో గుప్పుమంటు న్నాయి. ఆంధ్ర రాష్ట్రంలోనే ఎంతో ప్రముఖ్యం అయిన ఎర్రచందనం వృక్ష సంపద తిరుపతి జిల్లా తోపాటు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు-చిత్తూరు-కడప జిల్లాలకు అనుసంధానంగా ఉన్న వెలుగోండ ఆడువులల్లో వేల కోట్లు రూపాయులు విలువ చేసే ఎర్రచందనం వృక్ష సంపద తోపాటు ప్రాంణాంతక వ్యాధులను సైతం నయం చేయగల్గిన ఔషద గుణాలు ఉన్న వనమూలికలు మరియు జంతు సంపద ఎర్రచందనం స్మగ్లర్లు చేతిలో బలైయ్ పోతున్నాయని మూడులు జిల్లాలకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వ ఎర్రచందనం స్మగ్లింగ్ నియంత్రించేందు కోసం ప్రత్యేకంగా కడప,చిత్తూరు,నెల్లూరు జిల్లాలకు కేంద్రంగా తిరుపతిలో టాస్క్ పోర్సుకి ఎస్పీ ఆధ్వర్యం లో టీమ్‌లు ఏర్పాటు చేసినా, ఫలితం లేదని స్థానికులు అంటున్నారు. వెలుగోండ అటవి ప్రాంతంలో వెంకటగిరి, డక్కిలి, రాపూరు మండల్లాల్లో ఉన్న బడా స్మగ్లర్లును గత కొద్ది నెలలు క్రితం రంగంలొకి దిగినట్లు సమాచారం. అయితే ఎర్రచందనం రాష్ట్రాల నుంచి దేశాలు దాటుందనే విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. అటవిశాఖ కంటే సివిల్ పోలీసులే దాడులు ముమ్మరం చేయడంతో అటవి శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ఎర్రచందనం స్మగ్లర్లు పై ప్రత్యేక చట్ట ఏర్పాటు చేసి ఎర్ర బంగారం లాంటి ఎర్రచందనం వృక్షలను కాపడవల్సి బాధ్యత ఎంతైన ఉందని స్థానికులు కోరుతన్నారు.

ఆంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనంకు బంగారం లా ధరలు:

వెంకటగిరి వెలుగోండ అడువులల్లో రాతి శిలలు ఉండే ప్రాంతంలో ఎర్ర చందనం వృక్షలు ఉండటంతో ఎర్రచందనం దుంగలకు అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనంకు బంగారంలా ధరలు పలకడంతో స్మగ్లర్లు ఎంతటికైన తెగించి స్మగ్లింగ్ చేస్తున్నారు. అయితే సంబంధిత ఆటవిశాఖ అధికారులు ఎర్రచందనం స్మగ్లర్లును ఎదుర్కోనేందుకు తగిన సిబ్బందితో పాటు ఆయుదాలు సక్రమంగా లేక పోవడంతో పాటు ప్రాణాలును సైతం లెక్క చేయకుండా వారితో పోరాటం చేయడం కష్టతరం కావడంతో ఎర్రచందనం స్మగ్లింగ్ కొత్త పంధాతో జిల్లాలు దాటి ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్ళుతుందని విమర్శులు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ప్రాణాంతక వ్యాధులను సైతం నయం చేయగల్గిన వనమూలికలును కూడా చెన్నై, బెంగుళురుకు చెందిన కొందరు వ్యక్తులు స్వాహా చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఎర్రచందనం దుంగలను నరికే సమయంలో ఆడువులల్లో కనిపించే దుప్పులు, జింకలు, కుందేళ్ళును హతమార్చుతున్నారని సమాచారం.జిల్లా ఉన్నాతాధికారులు చొరవ తీసుకోని పటిష్టమైన నిఘాతోనే ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరిట్టకగరని స్థానికులు అంటున్నారు.

చిరుతపులి మృతిపై...అన్ని కోణాల్లో దర్యాప్తు

- బంగారుపాళ్యం మండలం వెలుతురుచేను గ్రామంలోని ఓ ఇంట్లో పులిగోరు, పులి కాళ్ళు స్వాధీనం
- అదుపులో ఐదు మంది అనుమానితులు - జిల్లా అటవీశాఖ అధికారి భరణి

విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా అటవీశాఖ అధికారి

చిత్తూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త: యాదమరి మండలం తాళ్ళమడుగు గ్రామ పరిసర ప్రాంతంలోని అటవీ ప్రాంత సరిహద్దులో రెండు రోజుల క్రితం లభ్యమైన చిరుతపులి మృత దేహంపై అన్ని కోణాల్లో విస్తృతంగా దర్యాప్తు చేస్తున్నట్లు జిల్లా అటవీశాఖ అధికారి భరణీ పేర్కొన్నారు. చిత్తూరు వెస్ట్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో జిల్లా అటవీశాఖ అధికారి భరణీ గురువారం విలేకరులతో మాట్లాడుతూ వేటగాళ్ళు అటవీ జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగలకు చిరుతపులి చిక్కుకుని మృతి చెందినట్లు తెలిపారు. అటవీశాఖ అధికారులకు ఈ విషయం ఆలస్యంగా సమాచారం అందడంతో ఆదివారం సాయంత్రం సంఘటనా స్థలం చేరుకుని చిరుతపులి మృతదేహంకు వెటర్నరీ డాక్టర్లు, జూ డాక్టర్లు పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ చిరుత పులి మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశామని ఇందుకోసం తమిళనాడు, చిత్తూరు జిల్లా పోలీసుల సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు బంగారుపాళ్యం మండలం వెలుతురు చేను గ్రామంకు చెందిన వ్యక్తులు ఈ చిరుత పులి హత్యలో ప్రమేయం వున్నట్లు తేలడంతో వీరిని అనుమానితులుగా గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పటికే అటవీశాఖ అధికారుల అదుపులో ఐదు మంది అనుమానితులు వున్నారన్నారు. అలాగే మృతి చెందిన చిరుతపులికి చెందిన పులి గోరు, పులి కాళ్ళను బంగారుపాళ్యం మండలం వెలుతురు చేను గ్రామంలోని ఓ ఇంట్లో అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం చిరుతపులి మృతిపై అదుపులోకి తీసుకున్న అనుమానితులను అన్ని కోణాల్లో విచారిస్తున్నామన్నారు. చిరుతపులిని చంపడం వెనుక ఎవరు వున్నారు! నిజంగా అటవీ జంతువుల కోసం విద్యుత్ కంచె ఏర్పాటు చేశారా! నిజంగా చిరుతపులి కోసం విద్యుత్ ఉచ్చు బిగించారా! చిరుత పులి ఎలా వచ్చి వీరి ఉచ్చులో పడిందనే విషయాలను వారి ద్వారా విచారిస్తున్నామన్నారు. ఈ విచారణ పూర్తయిన అనంతరం నిందితులను అరెస్టు చేస్తామని ఆమె వెల్లడించారు.

ఇసుకాసురుల చేతిలో...ఇద్దరు ప్రాణాలు బలి!

-ఏరియా ఆస్పత్రి వద్ద ధర్నా -ఇసుక చెన్నైకి తరలిపోతోందని స్థానికులకు ఆవేదన

ఏరియా ఆస్పత్రి ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

తొట్టంబేడు, అక్టోబర్ 24 ప్రభాతవార్త : మండలంలోని చియ్యవరం గ్రామానికి చెందిన సాధారణ రైతు రాజంద్ర(35) కుమారుడు చైతన్య(5) ఇసుక ట్రాక్టర్ డీకొనడంతో మృతిచెందిన విషయం విదితమే. ఈనేపథ్యం లో ఇద్దరి మృతదేహాలకు వైఎస్ఆర్‌సిపి నాయకులు మాజీ ట్రస్టుబోర్డు ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవ నాయుడులతో పాటు సిపిఐ, సిపిఎం నాయకులు గురవయ్య, అంగేరి పుల్లయ్య, గురవయ్య, మణి తదితరుల ఆధ్వర్యంలో ఆస్పత్రి ముఖద్వారం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా అంజూరుతారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం ఆధ్యాత్మిక కేంద్రంగా ఉందని కానీ ప్రస్తుతం ఇసుక బకాసురులు ఎక్కువయ్యా రన్నారు. 15సంవత్సరాలు నిండని వారికి ట్రాక్టర్లు ఇచ్చి వారిచే ఇసుక తరలింపు చేయడం ఎంత వరకు సబబని ప్రశ్నిస్తున్నారు. ఇసుకను తరలించేందుకు ప్రత్యేక సమయాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అర్ధరాత్రిలో ఇసుకను తరలించడంతో ఇసుక ట్రాక్టర్లు ఒకేలైటుతో రావడంతో ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయన్నారు. మృతిచెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తొట్టంబేడు మండల వైకాపా కన్వీనర్ ఉన్నం వాసుదేవ నాయుడు మాట్లాడుతూ మండలంలోని చియ్యవరం గ్రామానికి చెందిన సాధారణ రైతు రాజేంద్ర ఐదు సంవత్సరాల కుమారుడు ఇసుక ట్రాక్టర్ డీకొని మృతిచెందడం బాధాకరం అన్నారు. వామపక్ష పార్టీ సిపిఐ, సిపిఎం నాయకులు గురవయ్య, అంగేరిపుల్లయ్యలు ఉమాట్లాడుతూ స్వర్ణముఖి నదిలో ఇసుక చెన్నైకి తరలిపోతోందని స్థానికులకు ఇసుక దొరకాలంటే కష్టంగా మారిందన్నారు. స్థానిక భవననిర్మాణ కార్మికులు ఇసుక కొరతతో పనిలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. గత నాలుగు నెలలుగా ఇసుక బయటకు తరలిపోతుంటే స్థానిక ఎంఎల్ఏ, పోలీసులు, స్పందించలేదని ఆరోపించారు. గాయపడిన భార్యకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు రమణ, వైకాపా నాయకుడు, మాజీ ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి, సాధన మున్నారాయల్, శ్రీవారిసురేష్, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నటాం!

-7 కొత్త ఆర్టీసి బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పలమనేరు,అక్టోబర్ 24 ప్రభాతవార్త: అధికారంలోకి వచ్చిన అతికొద్ది కాలం లోనే నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటను ఎమ్మెల్యే అమరనాథరెడ్డి నిలబెట్టుకున్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో స్థానిక ఆర్టీసి డిప్పోలో బస్సు సర్వీసులు తక్కువగా ఉన్నాయని ప్రజలు తెలిపార ని అన్నారు. వారి విజ్ఞప్తి మేరకు 7 కొత్త ఆర్టీసి సర్వీసులు ప్రారంభించా మని వివరించారు. గత కొంత కాలంగా నియోజకవర్గ ప్రజలకు ఆర్టీసి ప్రయాణం ఇబ్బందిగా ఉందని ప్రజలు ఆయనకు విన్నవించుకున్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే ఆయన స్థానిక ఆర్టీసి డిపోకు 7నూతన బస్సులను తీసుకురావడం జరిగింది.ఈ మేరకు స్థానిక ఆర్టీసి డిపోలో ఆయన 7 బస్సులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో స్థానిక ఆర్టీసి డిపో నుండి పలు సర్వీసులను పుంగనూరు డిపోకు తరలించి పలమనేరు డిపోను నిర్వీర్యం చేశారని తెలిపారు.జిల్లాలో ఆదర్శంగా ఉన్న పలమనేరు డిపోను గత ప్రభుత్వ హయాములో పూర్తి నష్టాలవైపు తీసుకువెళ్లారని విమర్శించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 7 నూతన బస్సులతో సర్వీసులను ప్రారంభించామని తెలిపారు.త్వరలో మరో 9 సర్వీసులు తీసుకు రావడం జరుగుతుందని పలమనేరు నుండి బెంగళూరుకు అధిక సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని బెంగళూరుకు కొత్త సర్వీసును ఏర్పాటు చేస్తామని, తిరుపతి, మదనపల్లె, కుప్పంకు అదనపు సర్వీసులను ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఆర్టీసి ప్రజల ఆస్థని ప్రజలు ఆర్టీసి బస్సుల వినియోగం పెంచుకుంటే ఆర్టీసి అభివృద్ధి చెందుతుందని దీంతో అధిక సర్వీసులు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.ఈ మేరకు పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన తక్షణం సమస్య పరిష్కారానికి కృషి చేయడంతో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ స్వామి,బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ కిరణ్,ఆర్‌బిసి కుట్టి,గిరిబాబు,ఖాజా,నాగరాజు,మదన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి

తిరుపతి హెల్త్, అక్టోబర్ 24 ప్రభాతవార్త : రుయా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ అదనపు ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబుని, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌లను కలిసి ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కె. రాధాకృష్ణ, నగర అధ్యక్ష కార్యదర్శులు కేవై రాజా, ఎన్‌డి రవిలు మాట్లాడుతూ రుయా ఆసుపత్రిలో పరిశీలనకు వచ్చిన కృష్ణబాబు, వెంకటేశ్వర్లు పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గతంలో కూడా జిల్లా కలెక్టర్ స్పందించి రెండు పర్యాయాలు బలవంతంగా కాంట్రాక్టర్లతో మాట్లాడి జీతాలు వేయించారని ప్రతి నెల జీతాల కోసం పడికాపులు కాయాల్సిన పరిస్థితి వస్తుందని రోజు రోజుకి కాంట్రాక్టర్ల వేధింపులు ఎక్కువవుతున్నాయని జీతాలు సక్రమంగా ఇవ్వడం లేదని పనులు సక్రమంగా కేటాయించడం లేదని మస్టర్లలో అనేక అవకతవకలు ఉంటున్నాయని రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదని కాంట్రాక్టర్లతో కలిసిపోయి కార్మికుల సమస్యలు గాలికి వదిలేశారని అన్నారు. సమస్యలన్నీ కుణ్ణంగా విన్న రాష్ట్ర అదనపు ప్రిన్సిపల్ కార్యదర్శి కృష్ణ బాబు, కార్మికుల సమస్యలను అడిగి మరీ తెలుసుకున్నారు. ప్రతి నెల జీతాలు వచ్చే విధంగా పిఎఫ్ డబ్బులు కార్మికులకు అందేలా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచడం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర, రుయా హాస్పిటల్ పారిశుద్ధ్య కార్మికుల నాయకులు పార్వతి జ్యోతి, రమాదేవి, మురళి, అనురాధమ్మ, జానకి వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చిక్కరు... దొరకరు!

-పలు కేసుల్లో నిందితుల జాడ తెలియదేమో? -ఫెండింగ్‌లో 2 వేలకుపైగా ఎన్‌బిడబ్ల్యు కేసులు



ప్రభాతవార్త-తిరుపతి: పలు కేసుల్లో నిందితులుగా ఉంటూ...చట్టానికి దొరకకుండా... పోలీసుల కంటపడకుండా తప్పించుకు తిరుగుతున్న వారిని వెదికి పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారానే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అసలు పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడానికి పోలీసుశాఖలో ప్రత్యేకంగా కొందరు కానిస్టేబుళ్ళు నియామకం ఉన్నా దీనివెనుక దాగివున్న మతల బేంటనేది పై అధికారులకు అర్థంకాని విషయం. పదులు..వందల సంఖ్యలో కాదు...ఏకంగా వేలాదిమంది పాతనిందితులు పట్టుబడటం లేదంటే పనితీరు ఏంటో మరొకటి చెప్పవలసిన అవసరం లేదు.ఇప్పటికీ 2వేలకుపైగా ఎన్‌బిడబ్ల్యు కేసులు పెండింగ్‌లో ఉన్నాయంటే మిస్టరీ ఏంటో పోలీసులకే తెలియాలి. పాత కేసులు సత్వరం పరిష్కరించాలని... పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారిపై జారీఅయిన నాన్‌బెయిలబుల్ వారెంట్లను సర్వ్‌చేసి పట్టుకోవాలని పదేపదే పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ ఆదేశాలిస్తున్నా సిబ్బంది పనితీరు మాత్రం ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్లు తయారైంది, తిరుపతి జిల్లాలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో పలు రకాల కేసుల్లో నిందితులు ఎక్కడ ఉన్నారు?అసలు ఉన్నారా!?లేదా వారికి బెయిల్‌కు ష్యూరిటీలు ఇచ్చినవారెవరనేది కూడా హాట్‌టాఫిక్‌గా మారింది. తిరుపతి జిల్లా పరిదిలో అన్ని రకాల కేసుల్లో 2,418వరకు ఎన్‌బిడబ్ల్యులు ఇంకా ఫెండింగ్‌లో ఉన్నాయంటే పరిస్థితి, పోలీసుల పనితీరు ఏ పాటిదో తేటతెల్లమవుతుంది. ప్రతినెలా ఈ కేసుల పరిష్కారం విషయంలో కోర్డు డ్యూటీ చేసే కానిస్టేబుళ్ళు, హెడ్‌కానిస్టేబుళ్ళతో జిల్లా ఎస్పీ ,డిఎస్పీలు సమీక్షిస్తుంటారు. నెలవారీ ప్రగతి కనపడాలని నిర్దేశం చేస్తారు. అయితే గత సెప్టెంబర్ 30వతేదీ వరకు తిరుపతి జిల్లా పరిధిలోని ఆయా కోర్టుల్లో ఫెండింగ్‌లో ఉన్న ఎన్‌బిడబ్ల్యు కేసులు పరిశీలిస్తే నిందితులుగా ఉన్న వారు చిక్కరా..దొరకరా!:అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తిరుపతి,శ్రీకాళహస్తి, పుత్తూరు, సత్యవేడులోని పలు కోర్టులతోబాటు ఎర్రచందనం కేసుల్లోనూ మొత్తం కలిపి పోలీసులు నమోదు చేసిన కేసుల్లో ఎన్‌బిడబ్ల్యులు ఫెండింగ్‌లో 478 ఉన్నాయి. ఇక ఎన్ఐ యాక్టు కేసులు 561, ఎక్సైజ్‌కేసుల్లో 46ఎన్‌బిడబ్ల్యులు, ఇతరత్రా సెక్షన్‌ల క్రింద కేసులు నమోదై ఎన్‌బిడబ్ల్యులు 1,333ఫెండింగ్‌లోనే ఉన్నాయి. ఇవన్నీ అన్ని రకాల కేసులు కలిపి 2,418 ఎన్‌బిడబ్ల్యులు ఫెండింగ్‌లోనే ఉన్నాయంటే నిందితుల జాడ తెలియకపోతోందనేది ప్రధాన ఆరోపణలుగా మారాయి. ఇదేగాక ఐదేళ్ళలో 2020 వరకు పాత కేసుల్లో నూ 1,409 ఎన్‌బిడబ్ల్యులు ఫెండింగ్‌లోనే ఉన్నాయనే సమాచారం పోలీసువర్గాల్లోనే వినిపిస్తోంది. ఇన్ని ఎన్‌బిడబ్ల్య కేసులు పరిష్కారానికి ఎప్పుడు నోచుకుంటాయనేది విస్మయం కలిగిస్తుంది. ప్రతిపోలీసుస్టేషన్ పరిధిలో ఎన్‌బిడబ్ల్యు కేసులు సర్వ్‌కు ప్రత్యేకంగా పోలీసులు విధులు నిర్వహిస్తుంటారు.ప్రతి మూడునెలలకోసారి న్యాయస్థానాలకు సంబంధించిన పిపిలు, ఏపిపిలతో పోలీసు అధికారులు సమీక్షిస్తుంటారు. మరీ ఇన్ని కేసులు ఫెండింగ్‌లోనే ఉండటం దేనికి నిదర్శనమనేది ఆశ్చర్యం కలిగించే అంశం. ఇదిలా ఉండగా ఎర్రచందనం అక్రమరవాణానేగాక ఇందుకు సహకరించిన, కూలీలుగా చెట్లు నరికిన పలురకాలుగా ఉన్నవారివి పలు కేసుల క్రింద నమోదైనవి 840 ఎన్‌బిడబ్ల్యులు ఫెండింగ్‌లోనే.

జాతీయ రహదారిపై ప్రాణాలను కాపాడండి

-జాతీయ రహదారి సర్కిల్స్‌లో పై ఓవర్లు వద్ద సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలి -సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు డిమాండ్

తిరుచానూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త : తిరుపతి జాతీయ రహదారిపై ప్రతి రోజు జరుగుతున్న యాక్సిడెంట్స్ నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి. మురళి డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తిరుపతి నగర సమితి ఆధ్వర్యంలో తనపల్లి సర్కిల్‌లో తిరుపతి జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి. మురళి మాట్లాడుతూ తిరుపతి జాతీయ రహదారి నాసిరకంగా నిర్మించడం వల్ల అతి పెద్ద తిరుపతి నగరానికి ఆనుకొని జాతీయ రహదారి ఉండడంతో కూడలిలో పై ఓవర్లు, సర్వీస్ రోడ్లు, సబ్ వేలు, లైట్లు వేయకపోవడం వల్ల ప్రతిరోజు సర్కిల్స్‌లో యాక్సిడెంట్స్ జరగడం ప్రజల ప్రాణాలు పోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ప్రాణాలు పోతున్న కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ, అధికారులు గానీ చూసి చూడనట్లు వ్యవహరిస్తూ జాతీయ రహదారి పూర్తి స్థాయిలో నిర్మాణం జరగకపోయినా టోల్ ప్లాజా దగ్గర వందల కోట్లు వసూలు చేస్తున్నారే తప్ప జాతీయ రహదారి పూర్తి చేయడంలో వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. ప్రతి రోజు తిరుమల దర్శనార్థం కేంద్ర, రాష్ట్ర మంత్రులు, సుప్రీం కోర్టు, హైకోర్టు జడ్జిలు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు ఇతర విఐపిలు అదే రహదారిలో వస్తున్న వారికి మాత్రం రక్షణ కల్పిస్తున్నారు తప్ప ప్రజలకు ఏ మాత్రం రక్షణ లేదని వాపోయారు. గత సంవత్సరం 60 మందికి పైగా చనిపోయారని, 300 మందికి పైగా గాయాలు అయ్యాయని, గత

విజయవంతంగా టిడిపి సభ్యత్వ నమోదు

– ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపు

చిత్తూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త: చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించి పూర్తి చేయాలని తెలుగు తమ్ముళ్ళకు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు. సిఎం, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల శనివారం నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించనున్న నేపథ్యంలో పార్టీ సభ్యత్వంపార్టీశ్రేణులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని కోరారు.

అండర్-17 వాలీబాల్ విజేత చిత్తూరు జట్టు

బంగారుపాళ్యం, అక్టోబర్ 24 ప్రభాతవార్త: అండర్-17 వాలీబాల్ పురుషుల విభాగంలో చిత్తూరు జట్టు విజయం సాధించినట్లు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు సిరాజ్, కార్యదర్శి సుదర్శన్‌నాయుడులు తెలిపారు. గురువారం గెలుపొందిన క్రీడాకారుల జట్టును మాజీ జడ్పీ ఛైర్మన్ కుమార్‌రాజా, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు కృష్ణమూర్తిలు అభినందించారు. పోటీల్లో చిత్తూరు జిల్లా బాలుర జట్టు ఫైనల్ మ్యాచ్‌లో గుంటూరు జిల్లాపై విజయం సాధించి కప్పును కైవసం చేసుకుంది. గెలుపొందిన క్రీడాకారులకు మెమోంటోలు, క్రీడాదుస్తులు, షీల్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోచ్ విజయకుమార్, పిఇటిలు గిరిజ, మధు, పాఠశాల హెడ్మాస్టర్ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓను కలిసిన విద్యాశాఖ అధికారులు

పాలసముద్రం, అక్టోబర్ 24 ప్రభాతవార్త: నూతనంగా ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన మహేష్‌రెడ్డిని ఎంఇఓలు రాజేంద్రప్రసాద్, గిరిజలు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఓలు ఎంపిడిఓతో మాట్లాడుతూ మండల విద్యాశాఖలో ప్రస్తుత పరిస్థితులు వివరించారు. ఉన్నత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్ళి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ ఎంఇఓలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు మండల నాయకులు వెంకటేష్, చంద్రశేఖర్, కుమార్, ప్రకాష్, కోదండయ్య, దాము, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ-సర్వేపై 75 అర్జీలు

పాలసముద్రం, అక్టోబర్ 24 ప్రభాతవార్త: గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన భూముల రీ-సర్వేలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రస్తుతం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో రైతుల నుండి సమస్యలఎపై అర్జీలు వెల్లువెత్తుతున్నాయి. మండల పరిధిలోని బాలకృష్ణాపురం పంచాయతీ రామకృష్ణాపురం గ్రామంలో గురువారం జిల్లా సర్వే ఎడి జయరాజ్ ఆధ్వర్యంలో తహసిల్దారు గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభకు రైతుల నుండి రీ-సర్వే సమస్యలపై 75 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా సర్వేశాఖ ఎడి జయరాజజ్ మాట్లాడుతూ రీ-సర్వేలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రస్తుత ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకుని రీ-సర్వేలో ఏర్పడిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు అరుణకుమారి, మండల రీ-సర్వేయర్ ప్రవీణ్‌కుమార్, మండల సర్వేయర్ గణేష్, విఆర్ఓ శంకర్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

ఎంపిటిసీ మృతదేహానికి భీమినేని నివాళి

పాలసముద్రం, అక్టోబర్ 24 ప్రభాతవార్త: మండల పరిధిలోని నరసింహాపురం ఎంపిటిసీ కె.జగన్నాధ రాజు మృతదేహానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నివాళులు అర్పించారు. ఎంపిటిసీ కె.జగ న్నాధ రాజును నూజివీడుకు చెందిన కిడ్నాపర్లు కిడ్నాప్ చేసి హత్య చేసిన విషయం తెలిసిందే. అంత్యక్రియ నిమిత్తం ఎంపిటిసీ కె.జగన్నాధరాజు మృతదేహంను గురువారం నరసింహాపురం గ్రామంకు తీసుకువస్తే అక్కడికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేరుకుని జగన్నాధరాజు మృతదేహానికి నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నేడు కుప్పంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కుప్పం ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. కుప్పం నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించుకోవచ్చునన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి అధికారులు అందరు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు .

గ్రామాల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేకశ్రద్ధ చూపాలి

పెద్దపంజాణి అక్టోబర్ 24 ప్రభాతవార్త : గ్రామీణప్రాంతాల్లో పారిశుధ్యపనులపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకశ్రద్ధచూపి యుద్ధప్రాతికపదికన పనులు చేయించాలని ఎంపిడిఓ బాలాజీ ఆదేశించారు. గురువారం మండల కార్యాల యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో వర్షాలు కురిసిన నేపథ్యంలో జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున గ్రామాల్లో డ్రైనేజీలు శుభ్రం చేయించడంతో పాటు పారిశుధ్య పనులు చేయించాలని సూచించారు. గృహనిర్మాణ పనులను లబ్దిదారులు వేగంగా నిర్మించుకునేలా హౌసింగ్ అధికారులు చర్యలుతీసుకోవాలని సూచించారు. ఉపాధి కూలీలకు విధిగా 150రోజుల పనిదినాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈఓపీఆర్‌డీశారదాదేవి, ఏపీఓచిన్నరెడ్డెమ్మ, ఏఓభాస్కర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకునే చర్యలు మానుకోండి : టిడిపి

పలమనేరు,అక్టోబర్ 24, ప్రభాతవార్త:

పలమనేరు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునే చర్యలు వైకాపా నాయకులు మానుకోవాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి సూచించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపడుతుంటే వాటిని వైకాపా నాయకులు అడ్డుకోవడం సరికాదన్నారు. ఎంపిపిను అడ్డుపెట్టుకుని వైకాపా నాయకులు స్థానిక ఎంపిడిఓ ఖాదర్ భాషాపై దురుసుగా ప్రవర్తించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, గణేష్, దనుంజయ రెడ్డి, సెల్వరాజు, రామూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు కుప్పంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

– జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్



కుప్పం, అక్టోబర్ 24 ప్రభాతవార్త : కుప్పం మండల కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. నియోజకవర్గ, మండల అధికారులు తప్పక హాజరు కావాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నాయీ బ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇస్తోంది సిఎం చంద్రబాబే

– రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సమితి అధ్యక్షుడు శాంతారాం

కుప్పం,అక్టోబర్ 24 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఉన్న నాయీ బ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇస్తోంది సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లేనని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షుడు వైద్యం శాంతారాం పేర్కొన్నారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా వెయ్యికి పైగా నామినేటెడ్ పోస్టులను తమ కులానికి కేటాయించడం పట్ల హర్షం తెలిపారు. ఇతర నామినేటెడ్ పోస్టుల్లో సైతం తమకు అవకాశం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

నీటి సమస్య పరిష్కరించాలని మహిళల ధర్నా

కుప్పంరూరల్ అక్టోబర్ 24 ప్రభాతవార్త :

మండలంలోని పైపాళ్యం బిసి కాలనీలో మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ మహిళలు గురు వారం ఉదయం ఖాళీ బిందెలతో మహిళలు ధర్నా చేశారు. కాలనీలో మూడు నెలలుగా నీటి సమస్య నెలకొందన్నారు. డైరెక్టుకనెక్షన్లను తొలగించి ట్యాంకుకు నీరు చేరేలా చర్యలు తీసుకుంటే నీరు అందరికీసక్రమంగా చేరుతుందన్నారు. సర్పంచ్, కార్యదర్శి తగు చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు.

నూతన డిఇఓగా వరలక్ష్మి

చిత్తూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త: జిల్లా

విద్యాశాఖ అధికారిగా వరలక్ష్మి నియమితులయ్యారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వరలక్ష్మిని ప్రభుత్వం చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులును ప్రభుత్వం ఇక్కడి నుండి బదిలీ చేసింది. ఆయనకు ఎలాంటి పోస్టింగ్స్ కేటాయించకుండా జిఎడికి రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు వంతెలను పునర్మించండి



తవణంపల్లె, అక్టోబర్ 24 ప్రభాతవార్త: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూతలపట్టు నియోజకవర్గంలో దెబ్బతిన్న వంతెనలు, రోడ్లను వెంటనే పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్ వినతిపత్రం అందజేశారు. గతరెండు క్రిం కురిసిన భారీ వర్షాలకు తవణంపల్లె మండలంలోని అరగొండ-సరకల్లు రహదారి తొడతర బ్రిడ్జి తెగిపోయిందని, ఇక్కడ శాశ్వత వంతెన నిర్మించాలని కోరారు. అలాగే అరగొండ వద్ద బహుదానదిపై నిర్మించిన వంతెన దెబ్బతిన్నందున శాశ్వత ప్రాతిపదికన వంతెన నిర్మించాలని సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అలాగే యాదమరి మండలం చిత్తూరు-పరదరామి వయా జోడిచింతల రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా వుందని ఈరోడ్డును వెంటనేపునర్నించాలని సప్తగిరి ప్రసాద్ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువస్తూ వినతిపత్రం అందజేశారు.

తెగిన తొడతర వంతెన మరమ్మతులు పూర్తి

తవణంపల్లె, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

మండలంలో సోమవారం రాత్రి రికార్డు స్థాయిలో కురిసిన భారీ వర్షానికి మండలంలోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించడంతో బహుదానదిపై తొడతర వద్ద కొట్టుకుపోయిన వంతెన మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి 24 గంటలోరాకపోకలనుయధావిధిగా పునరుద్ధరిం చారు. భారీ వర్షాల కారణంగా బహుదానదిలో వరదనీరు ఉధృతంగా ప్రవహించడంతో తొడతర వంతెన కొట్టుపోయింది. అలాగే బహుదానదిపై అరగొండ-జొన్నగురకల రోడ్డు అరగొండ వద్ద నిర్మించిన వంతెన కూడా 50శాతంకు పైగా దెబ్బతినగా అరగొండ-గాజులపల్లె రోడ్డులో బహుదా నదిపై నిర్మించిన వంతెన, పుణ్యసముద్రం వద్ద నిర్మించిన వంతెనలు కూడా కోతకు గురై కొట్టుకుపోయే స్థాయికి చేరుకున్నాయి. ఈనేపథ్యంలో తొడతర వంతెన కొట్టుకుపోడంతో సుమారు 15 గ్రామాలకు పైగా రాకపోకలు నిలిచిపోయాయి. దీనితో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అధికారులతో కలసి తెగిన తొడతర వంతెనను పరిశీలించి పరిస్థితిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. అలాగే తెగిన వంతెనను 24 గంటల్లోగా తాత్కాలికంగా మరమ్మత్తులు చేసి రాకపోకలను పునరుద్ధరించాలని ఎమ్మెల్యే ఆర అండ్‌బి, పంచాయతీ రాజ్ శాఖల అధికారులను ఆదేశించడంతో వెంటనే మరమ్మతులు ప్రారంభించారు. బుధవారం సాయంత్రం నుండి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. దీనితో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అసాంఘీక చర్యలకు నిలయంగా సచివాలయం

చౌడేపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త : స్థానిక సచివాలయం-3 భవనం అసాంఘీక కార్యక్రమాలకు నిలయంగా మారింది. పట్టణంలోని చెడుగుట్లపల్లికి వెళ్ళే మార్గంలో గ్రామ సచివాలయం-3 భవనాన్ని నిర్మించారు. అయితే ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో భవనం మందుబాబులకు నిలయంగా మారింది. సాయంత్రం అయితే మందుబాబుల ఆగడాలతో బెంబేలెత్తిపోతున్నారు. ముఖ్యంగా మహిళలు అటుగా వెళ్ళాలంటనే భయభ్రాంతులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి సచివాలయం-3 భవనం వద్ద మందుబాబులకు బ్రేక్ వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎపి మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

యర్రావారిపాలెం, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు యర్రావారిపాలెం ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. ఎస్‌వియు క్యాంపస్ ఉన్నతపాఠశాల నందు నిర్వహించిన ఎస్‌జిఎఫ్ అండర్-19వాలీబాల్ విభాగం లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రాజేశ్వరీ, మాధవ్, తేజలు విశేష ప్రతిభ కనబరచారని ఆమె వివరించారు. వారిని స్థానికులు, అధ్యాపకులు అభినందించారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

న్యాయం చేయండి

– ఎస్పీకి న్యాయవాదుల వినతి

సూళ్లూరుపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త

సూళ్లూరుపేట ఎస్ఐ బ్రహ్మనాయుడు సీనియర్ న్యాయవాది కె.ధర్మాప్రసాద్‌పై అనుచితంగా ప్రవర్తించి అమర్యాదగా మాట్లాడారని, ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సూళ్లూరుపేట న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గత మూడురోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ సుబ్బరాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్ఐ బ్రహ్మనాయుడు సివిల్ కేసుల విషయంలో లాయర్ ధర్మాప్రసాద్‌ను పోలీసుస్టేషన్‌కు పిలిపించి అమర్యాదగా ప్రవర్తించారని, ఇందుకు సంబంధించి గత మూడురోజులుగా తాము విధులు బహిష్కరించి నిరసన తెలియజేస్తున్నామన్నారు. ఇందుకు స్పందించిన ఎస్పీ సుబ్బరాయుడు త్వరలోనే విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని న్యాయం చేస్తామని సూళ్లూరుపేట న్యాయవాదుల సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీరాములు యాదవ్, నత్తం శ్రీనివాసులు, రమేష్‌బాబు, గణపతి, ధర్మాప్రసాద్, జలంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ దుకాణదారుల గదులు సర్వేలో లోపాలు

కోట, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

కోట ఆర్టీసీ షాపింగ్ దుకాణదారులకు అధికారులు వేసిన కమిటీ సర్వే అంతా ఓ బోగస్ అని దుకాణదారులు ఆరోపిస్తున్నారు. దుకాణదారులు గురువారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ గత 28 సంవత్సరాల క్రితం ఆర్టీసీ వారు స్థలాలు కేటాయిస్తే తాము ఆ రోజుల్లోనే సొంతంగా గదులు నిర్మించుకున్నామని చెప్పారు. ఆ మేరకు ఆర్టీసీ, ఆర్‌అండ్‌బి, పంచాయతీ అధికారుల సమన్వయ లోపం వలన 28 ఏళ్ల పాటు చిత్రహింసలకు గురయ్యామని ఆరోపించారు. అయితే ఓ కమిటీ వేసి ఎంత బాడుగలు చెల్లించాలో నిర్ణయించారని చెప్పారు. కమిటీ సర్వే చేసిందంతా లోపాలమయంగా ఉందని ఆరోపించారు. ఏ సర్వే నంబర్‌లో ఏ గదికి ఎంత విశాలం, ఎన్ని అడుగులు, ఎక్కడ కనబరచకుండా నామమాత్రంగా సర్వే చేశారని విమర్శించారు. 10 అడుగుల గదికి రూ.18,300, 5 అడుగుల గదికి కూడా రూ.18,300 సర్వే చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. అధికారుల సమన్వయ లోపంతో తాము ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కొంతమంది రాజకీయ నాయకుల స్వార్థం కోసం తమను ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. తమకు జరిగిన అన్యాయంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. కాగా, న్యాయస్థానంలో ఈ గదులు విషయం ఉంటే పంచాయతీ తీర్మానం ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. ఇదే విషయమై కమిటీ ఛైర్మన్ మనోహర్‌గౌడ్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా, తాము సర్వే చేసిన నివేదికను పంచాయతీకి అందజేశామని, పంచాయతీ అధికారులే గదుల విశాలాన్ని బట్టి నిర్ణయించాల్సి ఉంటుందన్నారు.

భూములు కొల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం : సబ్‌కలెక్టరు

డక్కిలి.అక్టోబరు24 ప్రభాతవార్త; నడికుడి,శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణంలో భూములు కొల్పోతున్న రైతులందరికీ న్యాయం చేస్తామని గూడూరు సబ్‌కలెక్టరు రాఘవేంద్ర మీనా తెలిపారు. గురువారం ఆయన మండలంలోని ఆల్తూరుపాడు, దేవుడు వెల్లంపల్లి,వెంబులూరు,మాదావాయపాళెం గ్రామాలలో రైల్వేలైన్ నిర్మాణం జరిగే భూములకు నష్టపరిహారం అందించేదుకు గాను గ్రామ సభలు జరిగాయి. ఈసందర్భంగా రైతులు నుంచి భూములకు సంబందించి రికార్డులను స్థానిక రెవిన్యూశాఖ అధికారులతో పరిశీలన చేశారు.మెదటి విడత కింద ఇప్పటికే భూములను గర్తించారు. గురువారం రైల్వే లైన్‌కు సంబందించి 105 ఎకరాలు భూములకు సంబందించి రికార్డులు ఆయన పరిశీలించారు. ఆయన వెంట డక్కిలి తహశీల్దారు మోపూరు శ్రీనివాసులు,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జ్వరాలపై ఇంటింటి సర్వే

కోట,అక్టోబర్ 24 ప్రభాతవార్త :

మండలంలోని చిట్టేడు ఉప కేంద్రం పరిధిలోని జ్వరాలు పై ఇంటింటి సర్వే చేయడం జరుగుతుందని వైద్యాధికారి, డాక్టర్,నాగరాజు చెప్పారు. చిట్టేడులో గురువారం జ్వరాలపై ఇంటింటి సర్వే చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇళ్లు చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి సమీపంలో గుంతుల్లోని మురికి నీళ్లు నిల్వ ఉండకూడదన్నారు. నీళ్ల నిల్వ ఉంటే దోమలు చేరి ఉత్పత్తి అయవుతాయన్నారు. మారిన వాతావరణ పరిస్థితుల నేపద్యంలో ప్రతి ఒక్కరు కాచిన వేడి నీళ్లను తాగాలని సూచించారు. ఏమాత్రం నీరసంగా ఉన్న నిర్లక్ష్యంగా చేయకుండా సమీపం లోని వైద్యులును సంప్రదించాలని కోరారు.

శాస్త్రీయ పద్ధతిలో కూరగాయల సాగుపై శిక్షణ

వెంకటగిరిరూరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: వెంకటగిరిలోని పెరియవరం కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం షెడ్యూల్‌కులాల ఉప ప్రణళికలో భాగంగా శాస్త్రీయ పద్ధతిలో కూరగాయల సాగుపై శిక్షణ మరియు నారు పంపిణి కార్యక్రమం నిర్వహించినట్లు కెవికే అధిపతి డాక్టర్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. రైతులను ఉద్దేశించి ఆయన మాట్లడుతూ కూరగాయల ప్రముఖ్యత వాటి సాగు విదానాలు యాజమాన్య పద్ధతలను వివరించారు. ప్రోగ్రామ్ ఇన్ చార్జీ మరియు గృహవిజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ బి.విజయశ్రీ మాట్లడుతూ ఎస్‌సి ఉప శ్రామిక పాత్ర అధాయ అభివృద్ధి కార్యక్రమాలుపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెవికే శాస్త్రవేత్తలు డాక్టర్ తిరుపాల్,డాక్టర్ నాగర్జునరెడ్డి,డాక్టర్ రాజీవన మరియు వెంకటగిరి, బాలాయపల్లి,సైదాపూరం మండలాల రైతులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

గూడూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కర రావు మెమోరియల్ ట్రస్ట్‌చే తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రాలయం వారి సహకారంతో గూడూరు టౌన్ హాల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేసిన్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ చాగణం గౌరి శంకర్, సిఈవో సీతారామ నాయుడు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలకు సీనియర్ కంటి వైద్య నిపుణులైన అనుభవం గల స్పెషలిస్ట్ డాక్టర్లు భావన, ప్రత్యూష వారి బృందం ఆధ్వర్యంలో 150 మందికి పరీక్షలను ఉచితంగా నిర్వహించి 75 మందికి ఉచితంగా మందులు పంపిణీ, 35 రోగులకు ఉచిత కంటి అద్దాలు, 21 మందికి ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల నాలుగవ గురువారం ఉచిత కంటి వైద్య పరీక్షలు గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఎఓ కృష్ణ గల్లా, అరవింద్ నేత్రాలయ సిబ్బంది జీవన్ తదితరులు పాల్గొన్నారు.

29న గవర్నమెంట్ ఐటిఐలో జాబ్ మేళా

గూడూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్, సిడ్‌ఆఫ్, డిఆర్‌డిఏ సంయుక్త ఆద్వర్యంలో గూడూరులోని గవర్నమెంట్ ఐటిఐలో ఈ నెల 29వ తేది మంగళవారం ఉదయం 9 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపనీలైన అపాచీ ఫుట్ వేర్, జస్ట్ డయల్ ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, ఎల్ఐసి తదితర కంపెనీలలో ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునన్నారు. జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి ఆర్. లోకనాథం, గవర్నమెంట్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు. మరెన్ని వివరాలకు 8639835953 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

మిడ్ డే మీల్స్‌ను తనిఖీ చేసిన ఎంఈఓ

దొరవారిసత్రం, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

దొరవారిసత్రం మండల పరిధిలోని నెలబల్లి ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం ఎంఈఓ కృష్ణయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేస్తున్న దొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎంఈఓ కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా అందించాలని, ఎవరైనా నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. వీరితో పలు సిబ్బంది ఉన్నారు.

ఉన్నతాధికారుల ప్రవర్తనతో కుదేలౌతున్న డిఆర్‌డిఎ శాఖ

గూడూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

నిరుపేదల అభ్యున్నతికై ఆవిష్కరించ బడిన డిఆర్‌డిఏ శాఖ ఉన్నతాధికారుల అక్రమ ప్రవర్తనతో కుదేలౌతున్నట్లు ఏపి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.నాగిశెట్టి ధర్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం గూడూరు సబ్ కలెక్టర్ ఆఫీసు ముందు జరిగిన ధర్నాలో నాగిశెట్టి ధర్మయ్య మాట్లాడుతూ పొదుపు సంఘాల నుండి సిసిలకు డబ్బులు వసూలు చేసే విదులు లేవని, పొదుపు గ్రూపుల ద్వారా రుణాలు పొందిన నిరుపేదలు తిరిగి చెల్లించడంలో జాప్యం జరిగితే అందుకు విఓఎ, సిసి, ఎపిఎం, ఎఆర్, ఎపిడి, పిడిలు అందరూ బాధ్యత గుర్తెరిగి తగు విధంగా చర్యలు తీ

డొక్కాసీతమ్మ అన్నదానం

శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి వినుత కోట సారధ్యంలో డొక్కాసీతమ్మ సంస్మర్ణర్థం గురువారం ఆర్‌టిసి బస్టాండు సర్కిల్ వద్ద అన్నదానం జరిపారు. సీతమ్మ స్ఫూర్తితో 15వ వారం అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయటం తమ అదృష్టమన్నారు.ఈ కార్యక్రమాల్లో తొట్టంబేడు మండల ఇన్‌చార్జి పేట చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, దినేష్, పేట చిరంజీవి, మనీ,కత్తిమణి, మహేంద్ర, శ్రీనివాసులు, సాయి, మునిచంద్ర, వీరమహిళలు, జయంతి, పేట శారద, నారాయణ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

తొట్టంబేడు, అక్టోబర్ 24 ప్రభాతవార్త : చిన్నారుల సంరక్షణ మరియు రోడ్డు ప్రమాదాలపై ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగుశాఖధ్యక్షురాలు డాక్టర్ పి.కుమారినీరజ, మహిళా సాధికారత కమిటీ విభాగం సమన్వయకర్త టి.శైలజల ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారులు సంరక్షణ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్‌ప్రిన్సిపల్ దీనదయాళ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి, వక్తగా న్యాయవాది మరియు కళాశాల పూర్వ విద్యార్థి అయిన ప్రజ్ఞశ్రీ పాల్గొన్నారు.అధ్యాపకులు శ్రీకాంత్‌రెడ్డి, శివశంకర్‌నాయక్, పద్మమాలిని, విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించండి

-12వ అదనపు న్యాయమూర్తి శ్రీనివాస్‌నాయక్

తొట్టంబేడు, అక్టోబర్ 24 ప్రభాతవార్త : మండల లీగల్‌సర్వీస్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలోని ఆర్పీబిఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మద్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ మరియు న్యాయవాదులు పిఎల్‌లు, కోర్టు సిబ్బంది మద్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు ఏవిధంగా పౌష్టికాహారం అందిస్తున్నారో ఉపాధ్యాయయులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరికి సూచించారు.

తాము అండగా ఉంటాం...తెదేపా

తొట్టంబేడు, అక్టోబర్ 24 ప్రభాతవార్త : గురువారం రాత్రి దొమ్మరపాళెం వద్ద ట్రాక్టర్ డీకొన్న ప్రమాదంలో తండ్రి, కుమారుడు మృతిచెందిన విషయం విదితమే. ఈనేపథ్యంలో ఏరియా ఆస్పత్రిలో కుటుంసభ్యుల ఆర్థనాదాలు మిన్నంటాయి. చిరులొలికించే చిన్నారి చైతన్య, తండ్రి రాజేంద్ర మృతిచెందడం బాధాకరమని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ నాయకుడు, పాలసరఫరా మాజీ ఛైర్మన్ రావిళ్ళమునిరాజనాయుడు మృతుల కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మార్చురీలో ఉన్న మృతదేహాలను పరిశీలించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మినారాయణ, విఆర్ఓ నల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యలు పరిష్కారానికే గ్రామసభలు

-మామిడిగుంటలో 88 వినతులు

తొట్టంబేడు, అక్టోబర్ 24 ప్రభాతవార్త : రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కార కార్యక్రమం ద్వారా గ్రామల వారీగా గ్రామ సభలు నిర్వహించను న్నామని తహశీల్దార్ యు.మధుసూధనరావు, డిఐ రాఘవయ్య మండల సర్వేయర్ కె.హరనాథ్‌లు సంయుక్తంగా తెలిపారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సిసిఎల్ఏ ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి నవంబర్ 2వ తేదీ వరకు మండలంలోని రీ సర్వే పూర్తయిన అన్ని రెవెన్యూ గ్రామాల్లో తహశీల్దార్ ఆధ్వర్యంలో గ్రామ సదస్సులు నిర్వహించి రీ సర్వేపై వచ్చిన పిర్యాదులు స్వీరించి రిజిస్టర్‌లో నమోదు చేసి పరిష్కరించాలని ఆదేశించారని ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. గురువారం మామిడిగుంట రెవెన్యూలో గ్రామ సచివాలయంలో గ్రామ సభను నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి అన్నదాతల పంట పొలాలు గతంలో రీ సర్వే నిర్వహించారని అయితే ఏవైనా అభ్యంతరాలుంటే ప్రస్తుతం వినతిపత్రం ఇస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు, విఆర్ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ప్రశిక్షణ తరగతులు

తిరుపతి విద్య,అక్టోబర్ 24 ప్రభాతవార్త: జాతీయ సంస్కృత విశ్వవిద్యాల యంలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ద్వారా గత రెండు వారాలుగా జరుగుతన్నటువంటి ప్రశిక్షణ తరగతులు గురువారం ముగియడం జరిగినది. ఈ సందర్భంగా దూర విద్యా కేంద్ర డైరెక్టర్ ప్రొ.సి.రంగనాథన్ మాట్లాడుతూ ఎవరైతే డిస్టెన్స్ మాద్యమంలో సంస్కృతాన్ని అధ్యయనం చేస్తున్నారో యు.జి మరియు పి.జి విద్యార్థులకు అధ్యాపకుల ద్వారా ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ ప్రశిక్షణ తరగతులను నిర్వహించడం జరిగినది. గత రెండు వారాలుగా విశ్వవిద్యాలయంలో ఉండి అధ్యయనం చేయడం జరిగినది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.డి.ఇ డిప్యూటీ డైరెక్టర్ డా.భరత్ భూషణ్ రథ్ మరియు అధ్యాపకులు,శిక్షణ పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

మాదిగ లిడ్ క్యాంప్ భూములను కాపాడండి

-రాష్ట్ర అధ్యక్షులు పుల్లా రాజారావు విజ్ఞప్తి

తిరుచానూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త : మాదిగ లిడ్ క్యాప్ భూములను పరిరక్షించాలని ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుల్లా రాజారావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం చైతన్యపురం లోని లిడ్ క్యాంప్ సంస్థను సందర్శించి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి గ్రామీణ మండలం దామినేడు గ్రామం లెక్కదాకల 71, 71/2, 72/3. 101/2 సర్వే నెంబర్లలో గల ఏడు ఎకరాల భూమిని 1978 - 79 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం తిరుపతి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండు మాదిగ చర్మ కార్మికుల కొరకు, చెప్పుల తయారీ కార్మికులకు లిడ్ క్యాప్ సంస్థకు కేటాయించిందని తెలిపారు. ఈ క్రమంలో నిరుపయోగంగా ఉన్న ఈ లిడ్ క్యాప్ భూములు చర్మకార కార్మికులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిట్ క్యాప్ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పి. సుబ్బయ్య, చర్మ కార్మికుల సేవా సంఘం అధ్యక్షుడు బల్ల రాజారావు, మాదిగ మహాజన సంఘం స్టేట్ సెక్రటరీ సుధాకర్ బాబు, మాదిగ రెడ్ క్యాప్ అధ్యక్షులు వెంకటచలం, తిరుపతి రూరల్ జనసేన ఉపాధ్యక్షులు రాంబాబు, కాటయ్య, మురళి, భాస్కర్, గంగాధర్, లిడ్ క్యాప్ సంస్థ సభ్యులు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

మునగాకు అద్భుతమైన ఔషధం - నారాయణ

రేణిగుంట, అక్టోబరు 24 ప్రభాతవార్త: బాలింతలకు, గర్భిణీలకు అందుబాటులో ఉండే మునగాకు అద్భుతమైన ఔషధ లక్షణాలు కలిగిన పౌష్టికాహారమని ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ నారాయణ అన్నారు. రేణిగుంట మండలం కృష్ణాపురం, చైతన్యపురం గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాలల్లో ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ పోషకాహారంపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ నారాయణ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, తప్పని సరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తద్వారా గర్భిణీలకు క్యాల్షియం, ఐరన్‌లతో పాటు అనేక పోషకాలు లభించి కాన్పులు సులభంగా జరుగుతాయన్నారు. బాలింతలకు పాలు బాగా పట్టి పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదుగుతారన్నారు. కార్యక్రమంలో మండల ప్రగతి కో-ఆర్డినేటర్‌జయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తమల్లేశ్వరి,నాగరత్నమ్మ,ఆయా నీరజ, లక్ష్మి, ఆశ వర్కర్ మాధవి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ ప్లాంట్ పనులు త్వరగా పూర్తి చేయండి

కమిషనర్ ఎన్. మౌర్య

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త స్మార్ట్ సిటీ నిధుల్లో తూకివాకం వద్ద ఏర్పాటు చేసిన ఆరు మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ పనుల పురోగతిపై స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులతో సమీక్షించారు. గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పనుల పురోగతిపై స్మార్ట్ సిటి అధికారులు, ఏఈకాం, నోవాటెల్ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇచ్చిన గడువు కంటే ఎక్కువ సమయం అవుతున్నా ఎందుకు ఆలస్యం అవుతుందని ప్రశ్నించారు. సోలార్ ప్లాంట్‌ను శుభ్రం చేసి పనులు చేయాలని అధికారులు తెలిపారు. త్వరగా పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటి జనరల్ మేనేజర్ చంద్రమౌళి, డిఈ లలిత, ఏఈకాం ప్రతినిధులు బాలాజీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ శ్రీనివాసరావుకు ఘన సన్మానం

రేణిగుంట, అక్టోబరు 24 ప్రభాతవార్త: రేణిగుంట సబ్ డివిజన్ డీఎస్పీగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును రేణిగుంట మండలానికి చెందిన టీడీపీ జిల్లా, మండల, పట్టణ నేతలు మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు. డీఎస్పీ కార్యాలయంలో తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, టీడీపీ సీనియర్ నేతలు రేణిగుంట క్లస్టర్ ఇన్‌చార్జి డి.పుష్పనాథం, బాబు, అగ్రహారం భాస్కర్‌రెడ్డి, సంపత్, నాగేశ్వరరావు, శేషాద్రి, అంబియాదవ్, సుమన్, మండల టీడీపీ మాజీ ఎస్సీసెల్ కన్వీనర్ నెల్లూరు సుబ్రహ్మణ్యం తదితరులు డీఎస్పీని కలసి పూల బొకే ఇచ్చి పూలమాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సత్కరించడంతో పాటు తమను పరిచయం చేసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్ర గాయాలు

రేణిగుంట, అక్టోబరు 24 ప్రభాతవార్త: రేణిగుంట మండలం కరకంబాడి అమర ఆస్పత్రి సమీపం రేణిగుంట కడప వెళ్లే జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ ఛానెలో విధులు నిర్వహిస్తున్న మధు రాయల్ తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం జరిగింది.ఈప్రమాదంలోఅతనుతీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన ఆయన 108లో స్థానికుల సమాచారం మేరకు తిరుపతి రుయాకు తరలించారు.

హెడ్ కానిస్టేబుల్ ఆకస్మిక మరణం!

రేణిగుంట, అక్టోబరు 24 ప్రభాతవార్త: రేణిగుంట అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ విజయకుమార్ నాయక్ తీవ్ర అనా రోగ్యానికి గురై గురువారం మరణించారు. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు అతన్ని తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆయన మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ వల్ల మృతి చెందారని సహచర ఉద్యోగులు తెలిపారు. ఆయన మృతి పట్ల రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, అర్బన్ సీఐ శరత్‌చంద్ర, ఎస్ఐ అరుణ్‌కుమార్‌రెడ్డి, స్టేషన్ రైటర్‌మూర్తిసిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలియజేశారు.

సారా స్వాధీనం...ఊట ధ్వంసం

కార్వేటినగరం,అక్టోబరు 24 ప్రభాతవార్త: కార్వేటినగరం ఎక్సైజ్ పరిధిలో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి 20లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని 1400 లీటర్ల ఊటను ధ్వంసం చేసినట్లు చిత్తూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఎక్సైజ్ పరిధిలోని వెదురుకుప్పం మండలం యనమల మంద అటవీ ప్రాంతంలో చిత్తూరుజిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమీషనర్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించడం జరిగింది. దాడుల్లోహెడ్‌కానిస్టేబుల్ టి.మునిసుందరం, రామచంద్రయ్య, కృష్ణయ్య, విజయ్,ప్రతాప్ డేవిడ్‌లు పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

కార్వేటినగరం,అక్టోబరు 24 ప్రభాతవార్త: కార్వేటినగరం ఆర్‌కెయస్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా వున్న భౌతికశాస్త్రం అధ్యాపక పోస్టుకు ధరఖాస్తు చేసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ పి.స్వరూప పత్రికా ప్రకటనలో తెలిపారు. కళాశాలలో గెస్ట్ లెక్చరర్‌గా పనిచేయుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు నేరుగా ఈనెల 28వ తేదీన,ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.అభ్యర్థులు ఎంయస్‌సి భౌతికశాస్త్రంలో 55శాతం కలిగి వుండాలని ఆమె తెలిపారు.

ప్రతిభ చాటిన ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు

తిరుపతి విద్య,అక్టోబర్ 24 ప్రభాతవార్త: శ్రీ గోవిందరాజ్ స్వామి ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు కళాశాల భారతీయ కళ ఉత్సవంలో చక్కని ప్రతిభను ప్రదర్శించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిజసత్యనారాయణ తెలిపారు. తిరుపతిలోని వే ఫౌండేషన్ వారు తమ 11వ వార్షికోత్సవం సందర్భంగా తిరుపతిలోని మహతి ఆధ్వర్యంలో భారతీయ కళా ఉత్సవాన్ని నిర్వహించారు. అందులో ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు జానపద నృత్యంలో రవితేజ గ్రూప్ వాళ్ళు చక్కని ప్రతిభను కనబరిచారు. వే ఫౌండేషన్ వారు విద్యార్థులకు ప్రశంసా పత్రాన్ని, మెడల్‌ను అందించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థిని,విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సత్యనారాయణ,వైస్ ప్రిన్సిపాల్ పరేమశ్వర,ఫైన్ ఆర్ట్స్ కన్వీనర్ డాక్టర్ కొండలరావు,కే.కోటేశ్వరయ్య,రామేశ్వరరావు,సులోచన రాణి, చంద్రయ్య, సృజన తదితరులు అభినందించారు.

కుష్టువ్యాధి నిర్మూలనకు సహకరించండి

విజయపురం,అక్టోబరు 24 ప్రభాతవార్త: కుష్టు వ్యాధి నిర్మూలనకు సహకరించాలని లెప్రసీ పారా మెడికల్ ఆఫీసర్ కానిక్‌రాజు పేర్కొన్నారు. గురువారం మండలంలోని శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుష్టువ్యాధి నివారణకు అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞానప్రసాద్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీలో బిల్లులు దుర్వినియోగం చేస్తున్నారు

విజయపురం, అక్టోబరు 24 ప్రభాతవార్త: పంచాయతీ బిల్లులు దుర్వినియోగం చేస్తున్నారని మండలంలోని జీఎం పురం పంచాయతీలోని వార్డు సభ్యులు ఎంపీడీవో రమణప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో శివాలయం వద్ద మోటారు మరమ్మతుకు గురైతే పంచాయతీలో సర్పంచ్ స్పందించకపోవడంతో గ్రామంలో సురేష్ పనులు చేసి రికార్డు చేసుకుంటే ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌లు నిధులు కాజేశారని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శిపై విచారణ నిర్వహించాలని వార్డు సభ్యులు ఫిర్యాదు చేశారు. విచారణ తగు చర్య తీసుకుంటామని ఎంపీడీవో హామీ ఇచ్చారు.

29,30న సివిల్ సర్వీస్ ఉద్యోగుల క్రీడా ఎంపికలు

తిరుపతి క్రీడ, అక్టోబర్ 24 ప్రభాతవార్త : జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తిరుపతి ఆధ్వర్యంలో నెల 29, 30వ తేదిన ఆలిండియా సివిల్ సర్వీసస్ ఉద్యోగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తామని డిఎస్‌డిఓ సయ్యద్ సాహెబ్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు మాత్రమే అర్హులని తెలియజేశారు. 29న ఎస్‌వి ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో ఉన్న శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఉదయం9గంటలకుహాజరు కావాలని కోరారు. మరిన్ని వివరములకు డిఎస్‌డిఓను సంప్రదించాలని తెలిపారు.

పరారైన యువతి ఆచూకీ లభ్యం

తడ, అక్టోబర్ 24 ప్రభాతవార్త : తడ మండలం కారూరులో ఇటీవల కనిపించకుండా పోయిన కావేరి స్నేహ (22) అనే మతిస్థిమితం లేని యువతి ఆచూకీ పోలీసులు తెలుసుకున్నారు. ఈ నెల 18 నుంచి ఈ బాలిక ఇంటి నుంచి పరారైనట్లు ఆమె తల్లి అముద పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇంట్లో సరిగ్గా పనులు చేయడం లేదని ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్న తల్లి అముద మందలించడంతో ఈ యువతి పరారైనట్లు చెప్పున్నారు. అయితే తమిళనాడులోని ఎలావూరు సమీపంలో ఉన్న నిధియపాలెం గ్రామంలోని వారి అమ్మమ్మ చెలియమ్మన్ ఇంటికి వెళ్లినట్లు గుర్తించి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి స్నేహను తీసుకొచ్చి తల్లిదండ్రులకు గురువారం అప్పగించారు.

కొత్త క్రషర్లకు అనుమతులు ఇవ్వకండి

నగరి, అక్టోబరు 24 ప్రభాతవార్త: కొత్త క్రషర్లకు అనుమతులు ఇవ్వకండని వీకేఆర్ పురం గ్రామస్తులు అధికారులకు సూచించారు. గురువారం దామరపాకం, వీకేఆర్ పురం గ్రామాల్లో భూముల రీ సర్వేపై అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో వీకేఆర్ పురం గ్రామస్తులు మాట్లాడుతూ ఇప్పటికే గ్రామం చుట్టూ క్రషర్లకు అనుమతులు ఇచ్చేశారని దీంతో కాలుష్యం ఎక్కువైందన్నారు. మరో మూడు క్రషర్లకు మళ్లీ అనుమతులు ఇచ్చినట్లు తెలిసిందని వాటిని వెంటనే రద్దు చేయాలన్నారు. క్రషర్ల అంశంపై ఈ నెల 29న జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహిస్తామన్నారు. ఆర్డీవో వెంకటరెడ్డి, తహసీల్దార్ రవికుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో సతీష్, వీఆర్‌వో, ఎంపీటీసీ, సర్పంచ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శివయ్య సేవలో దిల్‌రాజు పూజలు

శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలోప్రముఖ సినీనిర్మాత దిల్‌రాజు కుటుంబ సభ్యులతో పూజలు జరిపించుకున్నారు. గురువారం ఆలయానికి వచ్చిన వారికి తెలుగుదేశం నాయ కులు స్వాగతం పలికారు. దక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించా రు. ఆలయంలో ఏర్పాట్లను ఎఇఓ సతీష్‌మాలిక్ పర్య వేక్షించగా తెలుగుదేశం నాయకులు మాజీ కౌన్సిలర్ దుర్గా ప్రసాద్, కిట్టు, బాలోజిలు దర్శన ఏర్పాట్లు చేసారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ డా. బి. కృష్ణవేణి

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

రాయలసీమ జిల్లాల జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్‌గా డా. బి. కృష్ణవేణి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్‌ని స్థానిక కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందజేసి కలిసారు.

తిరుపతి డివిజన్

పాకాలలో నూతన పశువైద్యశాల నిర్మించండి

పాకాల, అక్టోబర్ 24 ప్రభాతవార్త : పాకాల మండల కేంద్రంలోని పశువైద్యశాలకి చుట్ట పక్కల ఉన్న పాడి రైతులు నిత్యం తమ పశువులను పాకాలలో ఉన్న వెటర్నరీ హాస్పిటల్‌కి తొలుకొని వస్తుంటారు. మం డలంలో ప్రతి పంచాయితీకి సచివాలయం రైతు భరోసా కేంద్రాలు కట్టించిన గత ప్రభుత్వం మండల కేంద్రంలోని పశు వైద్య శాల నిర్మించడంలో ఘోరంగా విఫలమైంది. ఇక్కడ పని చేసే డాక్టర్లు, సిబ్బంది, భవనం పాతదైపోవడం సరైన సౌకర్యం లేకపోవడం వలన వర్షం పడినప్పుడల్లా హాస్పిటల్ లోపలికి వర్షపు నీరు చేరుతుండడంతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి వెటర్నరీ హాస్పిటల్ నూతన భవనం నిర్మించాలని రైతులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఐక్యరాజ్య సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నగరి, అక్టోబరు 24 ప్రభాతవార్త: రెండవ ప్రపంచ యుద్ధం తరువాత మరొక ప్రపంచయుద్ధం రాకుండా ఉండటానికి ప్రధాన కారణం ఐక్యరాజ్య సమితి అని నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ భాస్కర్‌రాజు తెలియజేశారు. 79వ ఐక్యరాజ్య సమితి దినోత్సవం సందర్భంగా కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రపంచ యుద్ధాలను నివారించడంతోపాటు అంగోలా, కంబోడియా, కాంగో లిబియా, రువాండా, మొజాంబిక్, టాంజానియా, సూడాన్ వంటి అనేక దేశాల్లో జాతుల మధ్య సంఘర్షణలను నివారించి శాంతిని నెలకొల్పడంలో, శరణార్థులను ఆదుకోవడంలో రాజకీయతర రంగాల్లో ఐక్యరాజ్య సమితి చేసిన కృషి అనిర్వచనీయమైనదని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నగరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేశ్వర్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి ప్రపంచ ప్రజల మానవ హక్కులను కాపాడడంలో ప్రధాన మిగిలిపోకూడదని, నిత్య జీవితంలో భర్తగా, సోదరుడిగా, కుమారుడిగా ఇలా వివిధ పాత్రల్లో పాటించి చూపాలని సూచించారు. క్విజ్ పోటీల్లో విజేతలైన వెన్నెల, మోహన్, నేతాజీ, భానుప్రియ, చారులత, జెనీష్ కుమార్‌లకు బహుమతులు ప్రదానం చేశారు.కళాశాల ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ ఇందిరాప్రియదర్శిని, అరుణకుమారి, జేకేసీ కో-ఆర్డినేటర్ పంకజ,కంప్యూటర్‌అప్లికేషన్స్ విభాగాధిపతిశ్రీలక్ష్మి,భౌతికశాస్త్రవిభాగాధిపతి సుహాసిని, ఆంగ్ల విభాగాధిపతి రేవతి, కుమారి, బాషా, శివకుమార్, జ్యోతి, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగలో మృతదేహం!

సత్యవేడు, అక్టోబరు 24 ప్రభాతవార్త: సత్యవేడు మండలం మదనంబేడు గ్రామం వద్ద సాయి గంగ కాలువలో కొట్టుకుపోతున్న మృతదేహాన్ని స్థానిక పోలీసులు గురువారం వెలికి తీశారు. గంగనీటిలో కొట్టుకుపోతున్న మృతదేహాన్ని మదనంబేడు వద్ద పొలం పనులు చేసుకుంటున్న కొందరు స్థానికులు గమనించారు. దీంతో సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందించారు. ఈ నేపథ్యంలో సత్యవేడు ఎస్ఐ రామస్వామి ఆధ్వర్యంలో పోలీసు బృందం సంఘటనా స్థలంకు చేరుకున్నారు. అక్కడ స్థానికుల సహకారంతో తాడు ద్వారా చాకచక్యంగా గంగ ప్రవాహంలో పోతున్న మృతదేహాన్ని వెలికి తీసి గట్టుపైకి తీసుకొచ్చారు. వెలికి తీసి మృతదేహం పురుషుడిగా గుర్తించడంతో పాటు దాదాపు వయసు 65 సంవత్సరాలు ఉండొచ్చని ఈ సందర్భంగా ఎస్ఐ రామస్వామి పేర్కొన్నారు. పురుషుడు తెలుపు బనియన్, తెలుపు షర్ట్ ధరించినట్టు ఆయన తెలిపారు. బహుశ కాలుజారి గంగలో పడి ఉండొచ్చునని పోలీసులు చెబుతున్నారు. అయితే కొందరు బాలకృష్ణాపురం గ్రామానికి చెందిన చెంగయ్యనాయుడుగా గుర్తించినట్లుసమాచారం.

రోడ్

శాంతిభద్రతల పరిరక్షణకే పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు

- జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

శాంతిపురం, అక్టోబర్ 24 ప్రభాతవార్త : శాంతిభద్రతల పరిరక్షణకే శాంతిపురంలో పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ మణిక ంఠ చందోలు పేర్కొన్నారు. గురువారం శాంతిపురంలో ఆయన పోలీస్ ఔట్‌పోస్టును ప్రారంభించారు. ఈసందర్భంగా దాతలు అందించిన సుమారు 5లక్షల రూపాయలతో నూతనంగా సిసి కెమెరాలను కూడా ప్రారంభించారు. అత్యాధునిక ఎఎన్‌పిఆర్ కెమెరా సైతం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన ఎస్సై నరేష్, నలుగురు కానిస్టేబుళ్లను అభినందించారు. కాగా పోలీస్‌ఔట్‌పోస్టుకు సిబ్బందిని కేటాయించాలని మాజీ వైస్ ఎంపిపి ఉదయ్‌కుమార్ ఎస్పీని కోరగా ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లను నియమిస్తామని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పీ పార్థసారథి, రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సై నరేష్, నేతలు విశ్వనాథనాయుడు, జనార్ధనరెడ్డి, ఉదయ్, ఓం పేట్, మణి, చంద్ర, రమేష్, ఉయ్యాల జయరాంరెడ్డి, అనసూయ, లోకి, శంకర్‌లు పాల్గొన్నారు.

మామిడి రైతుకు అండగా అధికారులు : కలెక్టర్

చిత్తూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త: మామిడి పంట పూత దశ నుండి కోత వరకు లాభసాటి సాగు పద్ధతులపై రైతులకు సచివాలయ పరిధిలోని ఉద్యోగులు, అధికారులు అండగా వుండాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. చిత్తూరులోని మ్యాంగో భవన్‌లో గురువారం మామిడి పంట సస్యరక్షణ చర్యలపై సచివాలయ ఉద్యాన, వ్యవసాయ అధికారులకు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో న్విహించిన అవగాహన సదస్సుకు కలెక్టర్ సుమిత్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మామిడి రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వచ్చేలా మెరుగైన పంట విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఒక పంటకు మరొక పంటకు కొంత సమయం ఉండేలా చూసుకోవవాలన్నారు. ఒకొక్క సచివాలయ పరిధిలో 200 నుండి 300 మామిడి రైతులు వుంటారని, అందులో సాగు విధానం శ్రేష్టమైన, ఆధునాతన పద్ధతులు, పంట తెగుళ్ళను నివారించడానికి అవలంభిస్తున్న పద్ధతులను రైతుల నుండి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకుని అవసరమైన రైతులకు అవగాహన కల్పించాలన్నారు., అలాగే పంట సమయంలో వినియోగించే ఎరువులు, క్రిమిసంహారక మందుల మోతాదుపై అవగాహన కల్పించి అనవసర సాగు ఖర్చును నియంత్రించి రైతుకు లాభం కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మామిడి తోటల్లో చెట్లకు బాగా సూర్యరశ్మి తగిలేలా చూసుకుంటే చీడ, పీడల బెడద తగ్గుతుందన్నారు. చెట్టు వయస్సును బట్టి పశువుల ఎరువులు, యూరియా, సూపర్ ఫాస్పేట్, మ్యూరేట్ ఆఫ్ పోటాష్‌లను మొక్కలకు అందించాలన్నారు. అలాగే జింక్, బోరాన్ ధాతు లోపాలను అరికట్టడానికి సూక్ష్మ ధాతువులైన జింక్ సల్ఫేట్, బోరాన్‌ను నీటిలో కలిపి 20 రోజులకు రెండు సార్లు పిచికారి చేయాలన్నారు, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులను బట్టి 10 నుండి 15 రోజుల వ్యవధిలో చెట్లకు నీరు పారించాలన్నారు. డ్రిప్ ద్వారా ప్రతి మూడు రోజులకు ఒకసారి చెట్టుకు 200-300 లీటర్ల చొప్పున డ్రిప్పర్‌ల ద్వారా నీరఉ అందిస్తే ఎక్కువ శాతం వేర్లకు నీరు అందుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూధన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఎపిఎంఐపి అధికారి బాలసుబ్రమణ్యం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

కోట, అక్టోబర్ 24 ప్రభాతవార్త : కోట మండలం రాఘవాపురానికి ఎందిన మర్రిబోయిన జయరామయ్య 15వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన తనయుడు, యువ పారిశ్రామికవేత్త మర్రిబోయిన రాజేంద్ర చేతుల మీదుగా పేదలకు 200 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ముందుగా జయరామయ్య, జయమ్మల చిత్రపటాలకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గూడూరులోని ఎస్‌కెఆర్ జూనియర్ కళాశాల ఓరియంటేషన్ సివిల్ లెక్చరర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రఘురామయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటి, ఇతర కార్యకర్తలు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొని జయరామయ్యకు, జయమ్మకు నివాళి అర్పించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే విజయశ్రీ

సూళ్లూరుపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త : రాష్ట్రంలోని రైతులకు సంక్షేమ ఫలాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. గురువారం ప్రభుత్వం ద్వారా సబ్సిడీకి అందజేసిన విత్తనాలను సూళ్లూరుపేట రైతు సేవాసహకార సంఘం కార్యాలయం వద్ద ఆమె రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూళ్లూరుపేట మండల పరిధిలో రబీ సీజన్‌లో 1740 ఎకరాల్లో ఎలిది పైరు వేశారని తెలిపారు. అక్టోబర్ 14 నుంచి 16వ తేదీ వరకు మండలంలో కురిసిన భారీ వర్షాలకు వరిపైరు వేసిన రైతుల పంట పొలాలు నీట మునిగిపోయాయన్నారు. మూడు నాలుగు రోజులు పొలాల్లో నీరు నిల్వ ఉండటంతో పంట మొత్తం నష్టపోయారని ఆమె తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలు అందజేసే కార్యక్రమానికి శ్రీకారంచుట్టిందన్నారు. మొత్తం 1011 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలు ఈ సీజన్‌లో 50 శాతం రాయితీతో రైతులకు వ్యవసాయశాఖ ద్వారా అందజేశారన్నారు. జీలుగలు, జనుము, పిల్లి పెసర వంటి ధాన్యాల విత్తనాలను రైతులకు సబ్సిడీ కింద ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, ఎజి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అండర్ 17వాలీబాల్ విజతకు సన్మానం

వెంకటగిరిరూరల్ అక్టోబర్ 24 ప్రభాతవార్త:తిరుపతి జిల్లాలో వెంకటగిరిలోని మహాత్మాజ్యోతబాపూలే గురుకుల (బిసీ)పాఠశాలలో 10వ తరగతి చుదువుతున్న విద్యార్ధి ఎస్‌కె అబ్దుల్ ఇటివల రాష్ట్ర స్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీలో విజయం సాదించి గురురుకుల పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చినట్లు వెంకటగిరిలోని మహాత్మాజ్యోతబాపూలే గురుకుల (బిసీ)పాఠశాల ప్రిన్సిపాల్ జెవివి పాండురంగరావు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లడుతూ ఎస్‌కె అబ్దుల్ పేద మద్యతరగతి కుటుంబంలో జన్మించి గురుకుల పాఠశాలో చేరి మంచిగా చదువుకుంటు క్రీడల పట్ల ఆసక్తి ఉండటంతో పాఠశాల పిఇటి కె.ప్రసాద్ ప్రోత్సహంతో రాష్ట్రలో వాలీబాల్ పోటీలో పాల్గొని విజయం సాదించడం గొప్పవిషయం అని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్ధిని ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మంగలపూరి పరంధామయ్య,సిబ్బంది సుజాత తదితరులు పాల్గొన్నారు.

కాటేజి నిర్మాణ పథకానికి 6.50 లక్షలు విరాళం

కాణిపాకం, అక్టోబర్ 24 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో భక్తులు సౌకర్యార్థం అమలవుతున్న కాటేజి నిర్మాణ పథకానికి భక్తులు గురువారం 6.50 లక్షల రూపాయలను విరాళంగా అంద జేశారు. ఈమేరకు పల్నాడు జిల్లా నరసారావు పేటకు చెందిన ఎస్. శ్రీనివాసరావు, ఉమాదేవి దంపతులు ఈపథకానికి విరాళం అందించారు. ఈమొత్తాన్ని దాతలు ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవిలకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రపదాకం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

రేపటి నుండి కాణిపాకంలో రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు

కాణిపాకం, అక్టోబర్ 24 ప్రభాతవార్త: కాణిపాకం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 25 నుండి 27 వరకు రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర,బాలికల చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించనున్నట్లు చిత్తూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.ప్రవీన్ తెలిపారు. గురువారం ఆయన కాణిపాకం జడ్పీ ఉన్నత పాఠశాలలో విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఈఖోఖో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం సాయంత్రం జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానిని శాప్ ఛైర్మన్ రవినాయుడు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు కలికిరి మురళీమోహన్, గురుజాల జగన్‌మోహన్ నాయుడులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈపోటీలో రాష్ట్రంలోపి 13 జిల్లాల నుండి జూనియర్ బాలుర, బాలికల జట్లు పాల్గొంటాయని ప్రవీన్ తెలిపారు.ఈవిలేకరుల సమావేశంలో కాణిపాకం ఆలయ మాజీ ఛైర్మన్ మనినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూదన్‌రావు, పలువురు పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐదు టిప్పర్లు పట్టివేత

కోట,అక్టోబర్ 24 ప్రభాతవార్త : కోట మండలం గూడలి గ్రామ పంచాయతీ పరిధిలోని చంద్రశేఖపురం వద్ద గురువారం ఐదు టిప్పర్లును మైనింగ్ రిజనల్ జాయింట్ డైరెక్టర్, ప్రసాద్ పట్టుకున్నారు. ఆ ఐదు టిప్పర్లు గ్రావేల్‌ను రవాణా చేస్తున్నాయి. అయితే గ్రావేల్ ను లారీలల్లో రవాణా చేసే ముందు ప్రభుత్వానికి రాయిల్టీ చెల్లించిన అనంతరమే గ్రావేల్‌ను రవాణ చేయాల్సి ఉంది. కాని ఆ ఐదు టిప్పుర్లు యాజమాన్యం ప్రభుత్వంకు ఏలాంటి రాయిల్టీ చెల్లించుకుండానే రవాణా చేస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు దాడులు చేసి పట్టుకుని కోట పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం అపరాదు రుసుం చెల్లించిన అనంతరం ఆటిప్పర్లును వదలడం జరిగిందని ఎస్.ఐ. పవన్ కుమార్ చెప్పారు.

రాష్ట్ర స్థాయి పెన్సింగ్ పోటీల్లో ఐరాల విద్యార్థుల ప్రతిభ

ఐరాల, అక్టోబర్ 24 ప్రభాతవార్త: ఇటీవల నంద్యాలలో డీఎస్ఏ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-17 పెన్సింగ్ పోటీల్లో ఐరాల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులుత్తమ ప్రతిభ కనబరచి పతకాలు సాధించినట్లు పాఠ శాల హెచ్ఎం కోమల తెలిపారు. టీమ్ ఈకెంట్ సాబర్ విభాగంలో మహేస్, రోహిత్ లు బ్రాంజ్ మెడల్, ఈపీఈఈ ఈవెంట్‌లో రంజిత్‌కుమార్ బ్రాంజ్‌మెడల్ సాధించారని తెలిపారు. పతకాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన క్రీడాకారులను, పాఠశాల పీడీ దేవా,కేల్ ఇండియా పెన్సింగ్ కోచ్ రాఘవ కార్తీక్‌లను పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ మహబూబ్ భాషా, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

అమరావతి కాలనీని ఆదర్శకాలనీగా మార్చుతాం

- ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, అక్టోబర్ 24 ప్రభాతవార్త : కుప్పం మున్సిపల్ పరిధి అమరావతి కాలనీని ఆదర్శకాలనీగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం కాలనీలో ప్రజల సౌకర్యార్థం మంచినీటి ట్యాంకు, ప్రహరీగోడ నిర్మాణాలకు ఆయన భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఇదివరకే కాలనీలో సిసి రోడ్లు నిర్మించామని మున్ముందు డ్రైనేజీలు, పూర్తిస్థాయిలో విద్యుత్ స్థ ంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, కమీషనర్ ఉయ్యాల శ్రీనివాసరావు, ఎంపిడిఒ సాయిలహరి, జనసేన నరేష్, తెదేపా నేతలు సత్యేంద్రశేఖర్, వేలు, డికెపల్లి మణి, గని ఉల్లా, నబీ ఉల్లా, కాణిపాకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యవిద్యలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

- పిఇఎస్ వైద్య కళాశాల డీన్ డా॥ కృష్ణారావు

- ఘనంగా వైట్ కోట్ ధారణ.. ప్రతిజ్ఞ కార్యక్రమం !!

కుప్పం, అక్టోబర్ 24 ప్రభాతవార్త : వైద్య విద్యలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని పిఇఎస్ వైద్య కళాశాల డీన్, ప్రిన్సిపాల్ డా॥ హెచ్ఆర్ కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం పిఇఎస్ వైద్య కళాశాలలో ఫస్టియర్ ఎంబిబిఎస్ విద్యార్థులకు వైట్‌కోట్ ధారణ, ప్రతిజ్ఞ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డీన్ మాట్లాడుతూ అనాటమీ అధ్యయనాలు ఎలా అభివృద్ధి చేయాలో విద్యార్థులకు వివరించారు. అనాటమీ యాక్ట్ చారిత్రక ఘట్టాలు వివరించారు. భారత దేశంలో ప్రాచీన కాలంలో అనాటమీ అధ్యయనాలు ఎలా జరిగాయి అనంతరం జరిగిన అభివృద్ధి గురించి అవగాహన కల్పించారు. వైద్య విద్యార్థులకు అవయవదానం, మృతదేహాల అప్పగింత ప్రాధాన్యతను వివరించారు. మృతదేహాలు వైద్య విద్య, పరిశోధనల్లో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. సందర్భంగా శరీరాలు అందించిన దాతల కుటుంబాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా అనాటమీ ప్రొఫెసర్ డా॥ సుజాత విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటిండెంట్ డా॥ సుబ్రమణ్య, హెచ్ఒడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన కోదండరాముల పవిత్రోత్సవాలు

కన్నుల పండువగా స్నపనతిరుమంజనం

చంద్రగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త: స్థానిక టిటిడి అనుబంధ శ్రీకోదండరామ స్వామి వారి ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పవిత్రోత్సవాలు గురువారం పూర్ణాహుతితో ముగిశాయి. ఇందులో భాగంగా స్వామి వారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, సహస్రనామార్చన, నిత్యార్చన గావించారు. 8.30 నుండి 11 గంటల వరకు యాగశాల వద్ద ద్వారాతోరణ, ధ్వజకుంభారాధన, చతుష్టార్చన, మూర్తిహోమం, శాంతి హోమం, మహాపూర్ణాహుతి, పవిత్ర వితరణ, వేదశాత్ మొర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. 11 గంటల నుండి 11.45 గంటల వరకు శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమంత స్వామి, చక్రతాళ్వార్లకు స్నపనతిరుమంజనం నిర్వహించారు. శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమంత స్వామి వార్లు తిరుచ్చి వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ దేవేంద్రబాబు, ఏఈఓనుబ్బరాజు, సూపరింటెండెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునిహరిబాబు, ఇతర అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

72 వేల విలువగల... ఆరు కేజీల గంజాయి స్వాధీనం

-ముద్దాయి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు : సిఐ

పాకాల, అక్టోబర్ 24 ప్రభాతవార్త : పాకాల మండలంలోని పోలీస్ స్టేషన్‌లో పాకాల సిఐ కె. మద్దయ్యాచారి మీడియా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాకాల సిఐ కె.మద్దయ్యాచారి మాట్లాడుతూ ఎస్సి సుబ్బరాయుడు, లాండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్సి రవి మనోహరాచారి ఆదేశాలతో చంద్రగిరి డిఎస్పి బేతపూడి బాబు సూచనలతో ప్రస్తుతం గంజాయి రవాణా వాడకం పై ఉక్కుపాదం మోపాలని పేర్కొన్నారు. సమాచారం మేరకు పాకాల తహశీల్దార్, పోలీస్ సిబ్బంది పాకాల రైల్వే స్టేషన్ వెళ్లేటప్పటికీ ఒక వ్యక్తి ఒక బ్యాగుతో అనుమానంగా బయటికి రావడం జరిగింది. మమ్మల్ని చూసి పారిపోవడానికి ప్రయత్నం చేయగా వెంటనే చుట్టు ముట్టి పట్టుకున్నాము. అతన్ని విచారించగా తన పేరు సర్వన శంకర, సన్నాఫ్ శంకర అని చెప్పాడు. ఇతను తమిళనాడు రాష్ట్రం, కడలూరు జిల్లా, సిఎస్ పాల్యెం నందు చొక్కానాథపాలెం నివాసిగా చెప్పాడు. తాను విశాఖపట్నం నుండి చెన్నైకి గంజాయి తీసుకుని పోతున్నట్లు చెప్పడం జరిగింది. ఇతను 15000 వేలు లీనా అను వ్యక్తిని వద్ద నుండి తీసుకుంటున్నట్లు చెప్పాడు. ఇతన్ని అరెస్టు చేసి తన వద్ద నుండి ఆరు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరత్నం నాయుడు, హెడ్ కానిస్టేబుల్ సోమశేఖర్, చలపతి, కానిస్టేబుల్ రవి, గౌరి శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల ఏకాభిప్రాయంతోనే... బాణసంచా దుకాణాలు

శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలో దీపావళికి తాత్కాలికంగా ఏర్పాటు చేసుకునే బాణ సంచా దుకాణాలను శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి వెళ్ళు దారిలోని బాలుర జూనియర్ కళాశాల ఆవరణలోనే ఏర్పాటుకు అన్ని శాఖలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఈ మేరకు ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి దుకాణాలు ఎలా ఏర్పాటు చేసుకోవాలనే అంశానికి సంబంధించి ప్రణాళిక రూపొందిస్తున్నారు. ప్రతి ఏడాది ఇక్కడే తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. అయితే ఇక్కడ దుకాణాలు ఏర్పాటు చేయరాదని భద్రత దృష్ట్యా ఇది సరైన స్థలం కాదని ఆందోళనలు జరుగుతున్నాయి. విస్తృత పరిశీలనల తరువాత శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ బి.యస్ గిరికుమార్, డివైయస్‌పి నరసింహారావు, అగ్నిమాపక దళ శాఖధికారి నాగేశ్వరరావులతో చర్చించిన ఆర్‌డిఓకు అధికారులు ఈ ఏడాదికి జూనియర్ బాలుర కళాశాల ఆవరణే సరైన స్థలంగా భావించటంతో ఇక్కడే ఏర్పాటుకు నిర్ణయించినట్లు ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి సూచన ప్రాయంగా తెలిపారు. శుక్రవారానికి లే అవుట్ వేయటానికి ఆదేశించారు.

ఆందోళనలు:

శ్రీకాళహస్తి జూనియర్ బాలుర కళాశాల ఆవరణలో బాణ సంచా దుకాణాలు ఏర్పాటు చేయటం ప్రమాదకరమని ఒక వేళ ఇక్కడ దుకాణాలు ఏర్పాటు చేస్తే ధ్వంసం చేయటానికి సైతం వెనుకాడమంటూ గురువారం విద్యార్థి యువజన సంఘాల నేతలు శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డికి వినతి పత్రం అందించారు.ఏఐయస్ఎఫ్, పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ,హ్యూమన్‌రైట్స్ సంఘాల నాయకులు గురువారం ఆందోళన చేసారు.సమీపంలో ఏరియా ఆసుపత్రి పక్కనే ఓ ప్రైవేటు పాఠశాల, మరో వైపు అన్నా క్యాంటిన్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఆర్‌టిసి బస్టాండులున్నాయని పేర్కొన్నారు. ఈ నిర్ణయం మార్చుకోవాలని యూనియన్ నాయకులు కోగిలి మునిచంద్ర, ఎస్.జాకీర్, విష్ణుకాంత్ అబ్దుల్‌కలాం, ముని గోవిందు, గురవయ్య,రిజ్వాన్, సల్మాన్‌లు ఆర్‌డిఓకు వినతి పత్రం అందించారు.

రష్ ఆసుపత్రిచే అన్నదానం

తిరుపతి హెల్త్, అక్టోబర్ 24 ప్రభాతవార్త : తిరుపతిలోని రష్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం సతీమణి శాంతి సుబ్రమణ్యం 11వ వర్ధంతి సందర్భంగా రష్ ఆసుపత్రి ఆవరణంలో ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పేద ప్రజలకు అన్నధానం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సిఫాయి సుబ్రమణ్యం బతికున్న నాళ్ళు మా యొక్క ఉన్నతికి చాలా కష్టపడ్డారని ఆమె మా వద్ద లేకున్నా ఆమె జ్ఞాపకాలు ఎప్పుడూ ఉండాలని ఆమె ఆశీస్సులు మా కుటుంబానికి పిల్లలకు ఎప్పుడు ఉండాలని కోరుకుంటూ అన్నదానం నిర్వహించాలని డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, డాక్టర్ సాగర్ రెడ్డి, డాక్టర్ మౌన రెడ్డి, హాస్పిటల్ డాక్టర్స్ స్టాఫ్ ప్రజలు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు దుప్పట్లు పంపిణీ

రేణిగుంట, అక్టోబరు 24 ప్రభాతవార్త: శాంతి సుబ్రహ్మణ్యం తమ కుటుంబంలో శాంతిని పంచి శాశ్వతంగా తమను విడిచి వెళ్లిందని డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం శోక తప్త హృదయంతో అన్నారు. సిపాయి సమతీమణి శాంతి సుబ్రహ్మణ్యం 11వ వర్ధంతి సందర్భంగా రేణిగుంట పట్టణంలోని అభయ క్షేత్రంలో గురువారం సిపాయి సుబ్రహ్మణ్యం ప్రత్యేక ప్రతిభావంతులకు దుప్పట్లు పంపిణీ చేసి అన్న సంతర్పణ చేశారు. దాదాపు 200 మంది ప్రత్యేక ప్రతిభావంతులకు దుప్పట్లు శాంతి సుబ్రహ్మణ్యం పేర అందజేశారు. ఆయన మాట్లాడుతూ శాంతి లేని లోటు తమ కుటుంబానికి తీరనిది అన్నారు. ఎన్నో మంచి మంచి సలహాలు ఇస్తూ తమ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిందన్నారు. ప్రత్యేక ప్రతిభావంతుల కళ్ళలో కనిపించే ఆనందమే తన శ్రీమతికి ఘనమైన నివాళి అన్నారు. అభయ చిత్రంలోని ప్రతిభావంతులను ప్రత్యేక శ్రద్ధతో ఆలనా పాలన చూస్తున్న అభయ క్షేత్రం ఫౌండర్, డైరెక్టర్ తస్లీమను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో సిపాయి కీర్తి సాగర్‌రెడ్డి, మొనారెడ్డి, బాబు, పెరుమాళ్ళరెడ్డి, రోజా, దీప తైతరులు పాల్గొన్నారు.

కాటేసిన కర్మాగారం!

-విద్యుత్ షాక్‌కు గురై కార్మికుడు మృతి -యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే మృతి చెందాడని ఆరోపణలు



రేణిగుంట, అక్టోబరు 24 ప్రభాతవార్త: గ్లబల్ ప్లాస్టిక్ కంపెనీ యాజమాన్యం భద్రతా ప్రమాణాలు అమలు పరచకపోవడం వల్లే అమర్ బెహర్(24) బుధవారం మృతి చెందాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాలు ఇలా... బీహార్‌కు చెందిన అమర్ బెహర్ రేణిగుంట-తిరుపతి మార్గంలోని గ్లోబల్ ప్లాస్టిక్స్ కంపెనీలో మెయిన్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధి నిర్వహణలో ఉండగా విద్యుత్ షాక్‌కు గురై కార్మికుడు అక్కడికక్కడే కుప్పకూలాడు. తోటి కార్మికులు అతన్ని బతికించకుం దామని హుటాహుటిన ఆస్ట్రో నారాయణాద్రి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గాజులమండ్యం ఎస్ఐ సుధాకర్ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తిరుపతి రుయాకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పారిశ్రామిక వాడలోని అనేక కర్మాగారాల్లో కంపెనీల్లో ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి నిబంధనలకు విరుద్ధంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా కార్మికులతో పనులు చేయించుకుంటున్నారన్న విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కర్మాగారాలను, కంపెనీలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

దేశం కోసం బిజెపి సభ్యత్వం తీసుకోండి

-నియోజకవర్గంలో 45వేల సభ్యత్వాలు -బిజెపి నాయకులు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 24 ప్రభాతవార్త : దేశం కోసం, ధర్మం కోసం ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వం తీసుకోవాలని రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రప్పలు తెలిపారు. గురువారం పట్టణంలోని సరస్వతీ ఆడిటోరియంలో 45వేల సభ్యత్వాలు పూర్తయినందన సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్